# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 26 ఏప్రిల్ 2024

పేజీలు : 8


# ఆరు గ్యారెంటీల అమలుకు నాదే హామీ

## కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తం...

- చెయ్యి గుర్తుకు ఓటెయ్యండి.. చేవెళ్ల అభివృద్ధికి సహకరించండి
- బీజేపీని గెలిపిస్తే కొరివితో తలగోక్కున్నట్టే
- నామినేషన్ దాఖలు అనంతరం చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): నామినేషన్ అనంతరం అత్తాపూర్ జంక్షన్ వద్ద కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిసిసి చీఫ్ చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

మిగతా 2లో



# అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

### ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చబ్రా



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజరన్యూస్ (ఏప్రిల్ 25): ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు విధులు నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చబ్రా తెలిపారు. గురువారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంటరీ ఎన్నికలకు సంబంధించి వికారాబాద్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటరీ ఎన్నికల సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

మిగతా 3లో

## తాగు నీటి సమస్య లేకుండా చూసే బాధ్యత అధికారులే : జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): జిల్లాలో అన్ని గ్రామ పంచాయతి పరిదిలో వేసవి కాలం ఉష్ణోగ్రత లు ఎక్కువ ఉన్న సందర్భంగా గ్రామాలలో తాగు నీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత మీా అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురు వారము సాయంత్రం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతిలలో గ్రామ ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా చుఅడాలని, ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులు తగు నీటి సరపరా కు ప్రత్యామ్న్యాయ ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. మిషన్ బగీరథ వాటర్ వాడే విదంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని అన్నారు. వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉన్నందున గ్రామాలలోప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పక్షులకు ప్రతి గ్రామం లో ప్లాస్టిక్ పెద్ద బౌల్స్ ఏర్పాటు చేసి నీటిని నింపి పెట్టాలని, అదేవిదంగా పశువులకు నీటి తొట్లు శుభ్రం చేసి నీటిని ఏర్పాటు చేసి ఫోటోలు పంపించాలన్నారు. జిల్లా లో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ సమీకరణ పై మండలం వారిగా ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ టెలి కాన్ఫరెన్సు లో అడిషనల్ డి ఆర్ డి ఏ సరోజ, డిపిఓ జయసుధ, ఏంపిడిఓలు, ఏంపిఓలు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో తిష్ట వేసిన అధికారులు..!

- జిల్లాలో విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా యువజన క్రీడల అధికారులు తిష్ట
- ఎందరో అధికారులకు బదిలీలు అవుతున్నా.. వీరికి మాత్రం నో.. ట్రాన్స్‌ఫర్..!
- పైరవీలతో పకడ్బందీగా ఒకే చోట ఉండి 'ఫెవికాల్ అధికారులు' గా గుర్తింపు
- సుమారు 5 నుండి 10 ఏళ్లుగా ఒకే చోట విధులు
- వీరిపై అసహనం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు




వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25):

3 లో

# చేవెళ్ల గడ్డపై కాసాని గెలుపు ఖాయం

### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): చేవెళ్ల గడ్డపై కాసాని గెలువు ఖాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి ప్రక్కన బిఆర్ఎస్ కార్యాలయాన్ని చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... 96 కులాలను ఏకధాటిపై నడిపిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను స్వర్ణ యుగం చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడుగా వంగ శ్రీధర్‌చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడిగా వంగ శ్రీధర్ రెడ్డిని గురువారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ తనపై నమ్మకంతో పదవిని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మిగతా 2లో

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

- సహాయ రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్
- నియోజకవర్గంలో 5 లక్షల 56 వేల731 ఓటర్లు
- పట్టుపడిన నగదు 35 లక్షల 37 వేల 500, 4 లక్షల విలువైన మద్యం, కోటి విలువైన డ్రగ్స్
- ఐదు రోజులలో ఓటరు స్లిప్‌ల పంపిణీ
- విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 25): రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సహయ రిటర్నింగ్ ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చేవేళ్ళ పార్లమెంట్-10 నియోజకవర్గం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం -50లో మొత్తం ఓటర్లు 5,56,731 ఓటర్లు ఉన్నారని, పురుషులు 2,85,131 మంది, 2,71,534 మంది, ట్రాన్స్ జెండర్‌లు 66 మంది, 80 సంవత్సరాలు పైబడిన వృద్దులు 3,547 మంది, దివ్యాంగులు 8,411 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్లు 13,308 మంది నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. 2023లో 0.8 శాతంలో 5,304 మంది ఉండే వారని, జనాభ లెక్కల ప్రకారం 4 శాతం ఉండాలని, 2.39 శాతం మాత్రమే ఉన్నారన్నారు. నియోజకవర్గంలో 1000 మంది పురుషులకు 952 నిష్పత్తిగా ఉందన్నారు.

★గురువారం నుండి ఓటరు స్లిప్‌ల పంపిణీ

:- నియోజకవర్గంలో 537 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, బీఎల్‌వోల ద్వారా 5 రోజులలో ఇంటింటికి ఓటరు స్లిప్‌లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనదని తెలిపారు. 9 లోకేషన్లు మార్పు జరిగినట్లు వివరించారు. 1600 మంది ఓటర్లు దాటడంతో 26 పోలింగ్ స్టేషన్లు కొత్తగా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

★ 35 లక్షల 37 వేల500 నగదు సీజ్: లోక్ సభ ఎన్నికలలో ఎన్నికల నియమావళికి విరుద్దంగా తీసుకెళ్తున్న డబ్బు 35 లక్షల 37 వేల 500 నగదు, మద్యం 4 లక్షల 33 వేల విలువైన మద్యం, 1 కోటి విలువగల డ్రగ్స్ పట్టుబడినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు, ఎస్ఎస్‌టీ టీంలు 3 వీడియో గ్రాప్ టీంలు 2 షాడో టీమ్‌లు 3, వీడియో టీం-1, పర్యవేక్షకుల బృందం- 1 ఎప్పటికప్పుడు నిఘాతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో యథేచ్ఛగా అక్రమ నీటి వ్యాపారం

- పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న రెవెన్యూ విభాగం - అధికారులు కుమ్మక్కయ్యారంటూ ఆరోపించిన బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు బక్కని సాయి



జోరుగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తున్న నీటి వ్యాపారస్తులు



వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బక్కనిసాయి

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25) : వట్టినాగు లపల్లిలో అక్రమ నీటి వ్యాపా రస్తులకు గండిపేట్ తహశీల్దార్, ఆర్ఐలు సహకరిస్తున్నారని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బక్కనిసాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు అండదండలతోనే వట్టినాగులపల్లిలో అక్రమ నీటి వ్యాపారం జోరుగా కొనసాగుతుందని అన్నారు. గతంలో బోరు బావులను సీజ్ చేసినప్పటికీ యదేచ్ఛగా ప్రతి రోజుల వందలాది మంది ట్యాంకర్లను తరలిస్తూ లక్షల రూపాయలను సంపాదిస్తున్నారని తెలిపారు. పట్టపగలే ట్యాంకర్లను తరలిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ నీటి వ్యాపారస్తులకు ఇక అడ్డు అదుపు లేకుండా పోయిందని అన్నారు. ఇంత బరితెగించి నీటి వ్యాపారం చేయడానికి రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకొని సహకరిస్తున్నారని తెలిపారు. పలుమార్లు గ్రామంలో నీళ్లకు ఇబ్బంది అవుతుందని, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఫిర్యాదు చేసినా తహశీల్దార్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దీన్ని బట్టి చూస్తే అక్రమ నీటి వ్యాపారస్తులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కయ్యారని అర్థమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా అక్రమ నీటి వ్యాపారాన్ని ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకోలేకపోతే తమ గ్రామస్తులందరూ కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.



రెవెన్యూ అధికారులు గత 15 రోజుల క్రితం నీటి సరఫరా చేసి బోరు బావిలో సీజ్ చేస్తున్న దృశ్యం

## కాశగూడెం అంగన్‌వాడీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): మాడ్గుల మండలం కాశగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ టీచర్ పులికంటి గీత ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లులు, గర్భణీలు, స్థానికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని 17మంది చిన్నారుల ప్రగతి నివేదికలను అంగన్‌వాడీ టీచర్ పులకంటి గీత అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రాథమిక విద్యలో భాగంగా ఆటా, పాట, మాటల తరగతిని పూర్తిచేసిన 5యేండ్లలోపు చిన్నారులందరరికి ప్రతిభా గుర్తింపు కార్డులను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చిన్నారులకు విద్యాభ్యాసంతో పాటు బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ఆయా భాగ్యమ్మ, చిన్నారుల తల్లులు , గర్భణీలతో పాటు స్థానిక మహళలు పాల్గొన్నారు.

## మాడ్గులలో అంటువ్యాధులపై అవగాహన ర్యాలీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో గురువారం అంటువ్యాధుల నివారణకు ప్రజలు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలంతా తమ ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వాలు లేకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని, తద్వారా దోమల వల్ల వచ్చే మలేరియా, డెంగీ వంటి విషజ్వరాలను అరికట్టవచ్చని పేర్కొంటూ స్థానికులతో కలిసి పిహెచ్‌సి వైద్య, సిబ్బంది మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ గతంతో పోల్చిచూస్తే మాడ్గుల మండలంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు తగ్గినట్లు, ఇంకా ఎవ్వరు కూడ ఈ జ్వరాల బారిన పడకుండ ఉండాలంటే అందరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలంతా తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి శుక్రవారంను డ్రై డే గా పాటించి తమ ఇంటి పరిసరాలను శుభ్రపర్చుకోవడంతో పాటు వర్షంనీరు, మురుగునీరు ఇంటి పరిసరాల్లో నిల్వ లేకుండ చూసుకోవాలని కోరారు, ఈ ర్యాలీలో సూపర్‌వైజర్ దయాకర్,,ల్యాబ్ టెక్నీషియన్ మనోహర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తం...

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25)ః ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...రంజిత్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలన్నారు. సౌమ్యుడు, అన్నీ తెలిసిన వాడు, అందరికీ మంచి చేసే రంజిత్ రెడ్డిపైసీఎం రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించాడు.బీజేపీ మూడోసారి అదికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఉండనే ఉండవనీ సీఎం చెప్పాడు.అందుకే కమలం పార్టీని ఓడించండి.హాస్తం గుర్తుకే ఓటేయ్యండి. రిజర్వ్ షన్లు కాపాడుకోండి అంటూ పిలువునిచ్చారు.ఈ దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యమానీ దళితులు, గిరిజనులు, ఇతర బడుగు బలహీన వర్గాల వారు, మహిళలు రాజ్యాంగబద్దంగా రిజర్వేషనల ఫలితాలను అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. దళిత గిరిజన వ్యతిరేక పార్టీ అయినా బిజెపిని ఓడించేందుకుచేవెళ్ల నియోజకవర్గంలో చెయ్యి గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీ రంజిత్ రెడ్డి కోరారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు మూడు అమలవుతున్నాయనీ, మిగతా వాటి అమలుకు తనదే హామీనని చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, మొత్తంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేసేందుకు చిత్తశు ద్ధితో పని చేస్తోందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే వాటిని నూటికి నూరు పాళ్లు అమలు చేసి చూపుతామని ఆయన హామీనిచ్చారు. చేవెళ్ల లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం ఆయన రెనీడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లడారు. కేంద్రంలో పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ...దేశానికి, తెలంగాణకు, ప్రత్యేకంగా చేవెళ్లకు చేసిందేమీ లేదని రంజిత్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలంలో కేంద్రం తెచ్చిన జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల జీవితాలు సమిధలయ్యాయని వాపోయారు. నిత్యవసర వస్తువుల ధరలతో పేదలు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేసిందని తెలిపారు. ఈ సమస్యలేవీ బీజేపీకి పట్టటం లేదని విమర్శించారు. పైగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, విదేశాల్లోని నల్లధనాన్ని వెనక్కు రప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధాని మోడీ... తన హామీలను నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి చాలక సీఏఏ, ఎన్ ఆర్‌సీ లాంటి చట్టాలతో మైనారిటీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మతాల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ చోద్యం చూస్తోందని గుర్తు చేశారు. అందువల్ల చేవెళ్లలో బీజేపీకి ఓటేస్తే కొరివితో తలగోక్కున్నట్టేనని చెప్పారు. ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డికి ఓటేస్తే... నిండా మునుగుడేనని హెచ్చరించారు. చేవెళ్ల అభివృద్ధి కావాలన్నా, మత సామరస్యంతో జనం ఆనందంగా ఉండాలన్నా... పేదల హస్తమైన కాంగ్రెస్‌కే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. చెయ్యి గుర్తుకే ఓటేసి చేవెళ్ల ఎంపీగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి జగదీశ్ గౌడ్, సీనియర్ నాయకులు ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాసాని గెలుపు ఖాయం



మొదటిపేజీ తరువాయి...

పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం నిరంతరం కృాఎషి చేస్తానని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరిగి నియోజకవర్గం ఇన్చార్జి గట్టు రామచంద్రరావు, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ రాంబాబు, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ళ కృాఎష్ణారెడ్డి, ఉద్యమకారుడు దేశమల్ల ఆంజనేయులు, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్ రాజు, చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శేరి శివారెడ్డి, నాయకులు మద్దెల చింటూ, మంగలి యాదగిరి, దండు సత్తి, దర్శన్, ఆయా మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రారంభించిన శ్రీరామ్

హైదరాబాద్, 25 ఏప్రిల్ 2024: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, భారతదేశంలోని అతిపెద్ద ఎన్బిఎఫ్సీ లలో ఒకటి, ఇది డిజిటల్-ఓన్లీ ఫిక్స్ డిపాజిట్ పథకాన్ని అందిస్తోంది,

# జిల్లాలో తిష్ట వేసిన అధికారులు!

● జిల్లాలో విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా యువజన క్రీడల అధికారులు తిష్ట ● ఎందరో అధికారులకు బదిలీలు అవుతున్నా.. వీరికి మాత్రం నో.. ట్రాన్స్ఫర్..! ● పైరావీలతో పకడ్బందీగా ఒకే చోట ఉండి 'ఫెవికాల్ అధికారులు'గా గుర్తింపు ● సుమారు 5 నుండి 10 ఏళ్లుగా ఒకే చోట విధులు ● వీరిపై అసహనం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25):** ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ బదిలీలు సర్వసాదారణం. సాదారణంగా ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగులు 3 సంవత్సరాలలోపు బదిలీలు అవుతుంటారు. ప్రభుత్వం వారికి ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ తమ బాధ్యతల నిర్వర్తించవాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ జిల్లాలో పలు శాఖల జిల్లా అధికారులు సుమారు 5 నుండి 10 ఏళ్లుగా ఇక్కడే అతుక్కుపోయి విధులు నిర్వర్తిస్తున్నారు. వారికి ఈ జిల్లా అంతగా నచ్చిందా..? లేదా ఇక్కడ అమ్యామ్యాలకు అలవాటు పడి ఇక్కడే ఉంటున్నారా..? ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అన్నది పక్కన పెడితే.. ఏళ్ల తరబడి ఇక్కడే ఉండడంతో ప్రజలకు వారిపై అసంతృప్తి ఏర్పడడమే కాకుండా తోటి సిబ్బందుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రతి జిల్లాలో మూడు సంవత్సరాల పై విధులు నిర్వర్తించిన అధికారులను రాష్ట్ర వ్యాప్తంగా బదిలీలు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో కూడా సుమారు 10 శాఖల జిల్లా అధికారులను బదిలీలు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. కాని ఇక్కడ కొందరు లాంగ్ టైమ్ విధులు నిర్వర్తిస్తున్న అధికారులు మాత్రం బదిలీ కాకపోవడం గమనార్హం. అందులో ప్రధానంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా యువజన– క్రీడల అధికారులు మాత్రం బదిలీలు కాలేరు. వీరు ఇక్కడికి వచ్చి సుమారు 5 నుండి 10 ఏళ్లు కావస్తున్నా వీరికి మాత్రం ఎలాంటి బదిలీలు వర్తించడం లేదు. కాగ వీరికి రాష్ట్ర స్థాయి పెద్దల నుండి పూర్తి స్థాయి మద్దతు ఉందని టాక్ వినిపిస్తుంది. ఎంతో కాల నుండి ఒకే చోట వీరు ఉండడంతో వీరిపై జిల్లా ప్రజలు, తోటి సిబ్బంది తీవ్ర అసహానం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది.

**జిల్లా విద్యాశాఖపై పెరిగిన అసంతృప్తి**

ప్రధానంగా వికారాబాద్ జిల్లాలో విద్యాశాఖ అస్థవ్యస్థంగా తయ్యారైన విషయం అందరికి తెలసిందే. అందులో ఓ మహిళా అధికారిణి కొన్ని ఏళ్ల నుండి ఇక్కడే పాతుకుపోవడంతో ఆమెపై జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆమె సుమారు 5 ఏళ్ల పై నుండి ఇక్కడ విధులు నిర్వహిస్తుంది. ఆమె ఇక్కడికి వచ్చి 5 సంవత్సరాల పైన కాల గడిచిన ఏ ఒక్క సంవత్సరం కూడా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగకపోగా.. విద్యార్థుల విద్యాభ్యాసంలో మాత్రం ఏ మార్పు రాలేదు. ప్రతి సారి వివిధ పోటీ పరీక్షల్లో రాష్ట్రంలోనే ఆకరి స్థానానికి వికారాబాద్ జిల్లా చోటు దక్కించుకుంటుంది. దీని బట్టి జిల్లాలో విద్యాశాఖలో అధికారులు ఏ స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులపై అవినీతి ఆరోపణలు ఉన్నట్లు ప్రచారం ఉంది.

**పైరావీలతో పకడ్బందీగా తిష్ట..**

ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వీస్ రూల్స్ ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది. కాని కొందరు అదికారులు ఏళ్ల తరబడి కదలకుండా ఇక్కడే ఉంటూ మిగితా ఉద్యోగులకు గుదిబండగా మారుతున్నారు. ఆ శాఖలలో ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులతో పైరవీలు చేయించు కుంటూ ఒక్కచోటనే ఉండి పోతున్నారు. ఇలాంటి వారిపై సహచర ఉద్యోగులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఎవ్వరికిలేని సర్వీస్ రూల్స్ వారికే ఉన్నాయా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అధికారుల పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఇంటర్ ఫలితాల్లో వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

● సిఇసి,హెచ్ఇసిలతో పాటు బీపీసీ లోను రికార్డ్ మార్కులతో 'వికాస్' ● క్రమశిక్షణా పకడ్బందీ ప్రణాళికతోనే సాధ్యం – కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్


జి. భార్గవి బి.పి.సి (927/1000)


ఎం.డి సాయిల్ సి.ఇ.సి(928/1000)


కె. మల్లీశ్వరి ఎచ్.ఇ.సి (863/1000)


కె.ఆకాష్ సి.ఇ.సి (463/500)


వి. గాయత్రి సి.ఇ.సి (408/500)


ఎం.ఎస్.రహీన్ ఎచ్.ఇ.సి (399/500)

వికారాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25):

ఇంటర్మీడియట్ బోర్డ్ బుధవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వికాస్ జూని యర్ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం మాదిరిగానే సి.ఇ.సి.,హెచ్.ఇ. సి.గ్రూపులతో పాటు ఈ సంవత్సరం బి.పి.సిలోను రికార్డు మార్కులు సాదించారు. ద్వితీయ సంవత్సరం బీ.పీ.సీ.లో జి.భార్గవి 927 మార్కులు, సి.ఇ.సి.లో మహమ్మద్ సాహిల్ 928 మార్కులు, హెచ్.ఇ.సి.లో కె.మల్లేశ్వరి 863 మార్కులు సాదించినట్లు వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ సంవత్సరం సి.ఇ.సి.ఇంగ్లీష్ మీడియం లో కె.ఆకాష్ 463 మార్కులు,సి.ఇ.సి. తెలుగు మీడియంలో వి గాయత్రి 408 మార్కులు, హెచ్.ఇ.సి లోఎం.ఎస్. రేహాన్ 399 మార్కులు సాదించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, రాంచందర్ లు విద్యార్థులను అభినందించారు. కళాశాలలో క్రమశిక్షణ, పకడ్బందీ ప్రణాళిక ద్వారా ప్రతి యేట ఉత్తమ ఫలితాలు సాదిస్థున్నట్లు తెలిపారు. గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తోనే అత్యున్నత ఫలితాలు సాదిస్థూ వస్థున్నామన్నారు.

## ఉద్యాన వన నర్సరీలో ఉన్న మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం

### ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 25): తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఇతర కమిటీ సభ్యులతో కలిసి వికారాబాద్ జిల్లా లోని ఉద్యాన వన నర్సరీలో ఉన్న మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఉద్యాన వన శాఖ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి సత్తార్, లక్ష్మణ్ కోఆర్డినేటర్ డాట్ సెంటర్ తాండూర్, వ్యవసాయ సహాయ సంచాలకులు వినోద్ కుమార్ పాల్గొని బహిరంగ వేలం నిర్వహించారు. ఇట్టి వేలంలో బాబు రెండు లక్షల 75000 వేల రూపాయలు అధికంగా వేలం పాట పాడి మామిడి చెట్లకు ఫల సాయం 2023 -24 సంవత్సరానికి గాను దక్కించుకున్నారని తెలిపారు. ఈ వేలం కార్యక్రమంలో ఉద్యాన అధికారి అర్చన, కమల, గఫూర్ స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

## అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

**మొదటిపేజీ తరువాయి...**

అధికా రులందరూ సమన్వ యంతో పని చేస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసు కోవాలని కోరారు. రాజకీయ పార్టీల, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు వెచ్చిస్తున్న ఖర్చుల వివరాలు నమోదు చేయాలని ఆయన సూచిం చారు. ఈ సంద ర్భంగా వికారాబాద్ నియో జకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యా లయంలో చేపడుతున్న వివిధ అంశాలపై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వ్యయ పరిశీలకులకు వివరించారు. ప్రతిరోజు దినపత్రికల్లో, వివిధ శాటిలైట్, లోకల్ ఛానల్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనలు, పేయిడ్ న్యూస్ కు సంబంధించినవి క్షుణ్ణంగా పరిశీలించి రికార్డ్ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. నిబంధనలకు అతీతంగా డబ్బును తరలిస్తున్నట్లయితే ఎన్నికల సంబంధించినవి కాకుండా వాస్తవికత ఆధారాలను తెలుసుకొని 24 గంటల్లో నగదును సంబంధిత వ్యక్తికి అందజేయ డం జరుగుతుందని ఆయన వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల సందర్శనలో జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, మండల తాసిల్దార్ లక్ష్మీనారాయణ, వివిధ ఎన్నికల విభాగాల్లో పని చేసే సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మరాసిపేట పెద్ద చెరువు భూమి కబ్జాకు యత్నం

### కబ్జాకు గురి అయ్యేంతవరకు అధికారులు వేచి చూస్తారా?






శామీర్పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): షామిర్ పేట మండలంలోని బొమ్మరా శి పేట పెద్ద చెరువు భూమి యథేచ్ఛగా కొందరు కబ్జాకు యత్నిస్తున్నారు. భూముల ధరలు పెరగడంతో ఈ తతంగా జోరుగా సాగుతోందని గ్రామ ప్రజలు అంటున్నారు. బొమ్మరాసిపేట గ్రామంలో పెద్ద చెరువు పర్యావరణానికి ఎంతో అనుకూలంగా ఉండే మంచి నీటి చెరువు, సర్వేనెంబర్ 325, 326, ఎఫ్ టి ఎల్ ఏరియా 129.5 ఎకరాలు ఉండగా, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొన్ని ఎకరాలు కబ్జాకు గురైందన్నారు. చెరువు కబ్జాకు గురి అవుతుం టే సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకుండా చోద్యం చూస్తు న్నారు. ఎక్కడైనా సరే కబ్జాకు గురి అవుతుందంటే.. అధికారులు అది పూర్తి అయ్యేంతవరకు వేచి చూడడం, తర్వాత అది మా దృష్టికి రాలేదని మేము ఇప్పుడు నోటీసులు ఇచ్చి పరిశీలన చేస్తాం అంటూ కబ్జాదారులతో చేతులు కల్పుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ఇట్టి విషయమై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల కోరుతున్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్ ని వివరణ కోరగా... మా దృష్టికి ఇప్పుడే వచ్చింది, కబ్జా చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈటెల గెలుపుకు ఇంటింటా ప్రచారం

### మోడీ సేవలు మర్చి పోలేనివి...

### నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,25): మల్కాజిగిరి లోక్సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్ గెలుపును కాంక్షిస్తూ గురువారం నాగారం మున్సిపల్లోని 20వ, వార్డులో బీజేపీ నాయకుడు, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని నాగారంలో పార్టీ కార్యకర్తలు ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా.. మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ... మోడీ సేవలు జీవితంలో మర్చిపోలేనివని, పదేళ్లుగా అవినీతి లేకుండా స్వచ్ఛమైన పాలన అందిస్తున్న మోడీకి మళ్లీ ఓటు వేయాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు,బిజెపి నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రతి మొక్కను సంరక్షించాలి

▶▶ ఇంటి పన్నులు వసూలు చేసి.. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలి ▶▶ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

▶▶ యాచారం మండలంలో పలు గ్రామాలలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి పర్యటన



యాచారం మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 25): యాచారం మండలంలో తక్కలపల్లి .తక్కలపల్లి తండా. మేడిపల్లి లో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి అకస్మాత్తుగా పర్యటించారు. గురువారం అనంతరం ఆయన మాట్లాడుతూ.... పలు గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలతో పాటు నర్సరీలను పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. నర్సరీలలో ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నర్సరీల లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని గ్రామ సెక్రెటరీలను ఎంపీడీవో హెచ్చరించారు. పనులలో సక్రమంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడంలో ప్రతి గ్రామంలో సహకరించాలన్నారు. ఇంటి పన్నులు వసూలు చేసి..అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలి ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి కోసం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో స్ట్రీట్ లైట్లు. రోడ్లు. డ్రైనేజి వ్యవస్థ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ అవసరాల కోసం తప్పనిసరిగా పన్నులు వసూలు చేస్తేనే.. అవసరాలు తీరుతాయని తెలియజేశారు. లేనియెడల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే గ్రామాధికారులకు చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.తక్కలపల్లి తండాలో అంగన్వాడి సెంటర్ ను తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి లకు సరియైన సమయానికి మెనూ ప్రకారం భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు మమత. వీరమల్ల అశోక్. వేణు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ బారి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్25):రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జల్ పల్లి మున్సిపాలిటీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ బారి నియమితులయ్యారు.ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. నియామక పత్రం అందుకున్న అబ్దుల్ భారీ మాట్లాడుతూ.నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కందుకూరు కో ఆప్షన్ మెంబర్ పాల్గొన్నారు.

# మట్టిలో మెరిసిన ఆణిముత్యం వింధ్య

▶▶ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

▶▶ కేజిబివి కళశాల విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

కొందుర్గు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25 ) : మట్టిలో మెరిసిన ఆణిముత్యం వింధ్యను షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ గురువారం శాలువ పూలమాలతో సన్మానించారు. కస్తుర్భగాంధీ కళశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి నూకం వింధ్య తల్లి చంద్రకళ పాఠశాల ఉపాధ్యాయురాలును పూలమాల శాలుతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణ మెలిగినప్పుడు అంచెలంచెలుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. కొందుర్గు మండలానికి, కేజిబివి కళశాలకు మంచి గుర్తింపు తీసుకవచ్చిన వింధ్యను అభినందివచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్, కృష్ణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రాములుగౌడ్,నర్సింహరెడ్డి, బురాన్, కళశాల ఉపాధ్యాయుల బృందం షకీనా నిస్సీ,కల్పన, మల్లేశ్వరి, పల్లవి, సునిత,విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

### జడ్పిటిసి బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25) రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ లో రంజిత్ రెడ్డి నామినేషన్ కు జడ్పిటిసి ఆధ్వర్యంలో కందుకూర్ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్,సతినేని వెంకట్రామ్ రెడ్డి, మండల్ కో –ఆర్డినేటర్ అఫ్జల్ బేగ్,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, అనేగోని పాండు గౌడ్, సరికొండ పాండు, కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,సూరసాని రాంరెడ్డి,గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సరికొండ జగన్, రాజన్న, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్, ఓవైసీది ఔరంగజేబు స్కూలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 25): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ ది ఔరంగజేబు పాఠశాల అని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మహేశ్వర నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు మీర్పేట్ ప్రశాంత్ హిల్స్ నుండి పాదయాత్రలో పాల్గొన్న ఆయన అక్కడి నుండి లెనిన్ నగర్ బాలాపూర్ చౌరస్తా మీదగా మీర్పేట చౌరస్తా లలితా నగర్ గాయత్రీ నగర్ చౌరస్తా ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు..... భారతీయ జనతా పార్టీ మహిళ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయాడని అదేవిధంగా అసదుద్దీన్ ఓవైసీ కూడా హైదరాబాదులో మా పార్టీ మహిళా అభ్యర్థి చేతిలో ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. అసదుద్దీన్ ఐదు నిమిషాలు టైం ఇస్తే చాలు అంటారు, మరి ఓవైసీ బ్రదర్స్ వ్యాఖ్యలపై రాహుల్ సోనియాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వలేదని కాంగ్రెస్ పాలనలో మహిళలకు రిజర్వేషన్లపై బిల్లు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్తో సహా నిందితులంతా జైలుకు వెళ్లారని మద్యం కుంభకోణం కేసులో కవిత నిర్దోషి అయితే బేల్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నది చాలాదన్నట్లుగా ఢిల్లీకి వెళ్లి దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఓవైసీ ఇద్దరు ఔరంగజేబు స్కూలుకు చెందినవారు అని అన్నారు. కర్ణాటకలో సొంత పార్టీ కార్పోరేటర్ అయినా ఓ ఆడబిడ్డకు న్యాయం చేయలేదని రాహుల్ గాంధీ సామాన్య ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. మహిళా సంక్షేమం కాంగ్రెస్ వైఖరి ఏమిటో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని అడిగారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే పేద మధ్యతరగతి ప్రజల ఆస్తులు దోచుకుంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెసు పార్టీ మోసపు మాటలతో ప్రభుత్వాన్ని పరిపాలిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేస్తారని గ్యారెంటీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, సోమేశ్వర్, గాజుల మధు, పసునూరి బిక్షపతి చారి, బిజెపి సీనియర్ నాయకులు సుల ప్రభాకర్, బుచ్చి రాములు, గడ్డం జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంకు సాధించిన అఖిలను అభినందించిన ఉప్పల వెంకటేష్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25 )ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆమనగల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బండ్ల అఖిల రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంకు సాధించడం పట్ల ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ విద్యార్థినిని అభినందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చేరదీసి, హైదరాబాదులోని బి ఎన్ రెడ్డి, సాగర్ కాంప్లెక్స్ లోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను చదివించారు. సంకల్పమే శ్వాసగా, సమస్త కష్టాలను, దరిద్రాలను దూరం చేసేది చదివే అని తనను చదివించిన వారి పేరు నిలబెట్టడం కోసం కష్టపడి చదివి బైపీసీలో రాష్ట్రంలో తృతీయ ర్యాంకు (990/1000) సాధించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కు మంచి పేరు తీసుకొచ్చి పలువురి ప్రశంసలు అందుకుంటుంది అఖిల. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివి రాష్ట్రంలో ఉత్తమ ర్యాంకు సాధించిన అఖిల అభినందనీయురాలనిమరెందరో అనాథలు, దిక్కులేని ఆడబిడ్డలను చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విద్యాదాత, సమసమాజ నిర్మాత, తలకొండపల్లి జెడ్పిటిసి వెంకటేష్ నుపలువురు అభినందించారు.

# కీసరలో ఖాళీ అవుతున్న గులాబి దండు

- ఒకోక్కరిగా బిఆర్ఎస్‌కు బై బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిక
- మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరిన రమేశ్‌గుప్త, శ్రావణ్‌గుప్త, జంగయ్యయాదవ్, రమేశ్‌శర్మ, బుచ్చిరెడ్డి పలువురు
- ముఖ్య అతిధులుగా హజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు కందాడి అంజిరెడ్డి, హరివర్ధన్‌రెడ్డిలు



కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎంపిటిసి రమేశ్‌గుప్త.



సమీవేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి,

కీసర,మేజర్‌న్యూస్ః కీసరలో పదేళ్ల పాటు వికసించిన గులాబి గుబాలింపు ఇక చల్లబడిందనే చెప్పుకోవాలి. ప్రత్యేక రాష్ట్ర సాదనలో ఉధ్యమానికి ఉపిరిపోసిన కీసర మండల కేంద్రంలో నేడు గులాబి జెండా పట్టేవారే కరువవుతున్నట్లే కనిపిస్తుంది. ఎప్పుడు ఎవ్వరు గులాబి పార్టీ బిఆర్ఎస్‌కు బై బై చెప్పి ఏ పార్టీలోకి పోతారో అర్ధం కాని పరిస్థితి నెలకొంటుందనే చెప్పుకోవచ్చు. మేడ్చల్ జిల్లా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉన్న కింది గులాబి క్యాడర్ పార్టీలు మారుతున్న కనీసం ఎందుకు.. అనే ఆరా తీయడం లేదని, దానికి తోడు అసలు ఆయన ఏ పార్టీలోకి పోతాడోననే అనుమానం కింది క్యాడర్‌కే కలుగుతున్నట్లు గులాబి నేతలు, కార్యకర్తలు గుసగుసలాడుతుండటం విశేషం. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో కీసర మండలంలో గులాబి పార్టీకి గడ్డుకాలమే ఉన్నట్లు కనిపిస్తుంది.

**గులాబి నుండి కాంగ్రెస్‌లోకి పలువురు కీసర ముఖ్య నేతలు...**

గులాబి పార్టీ బిఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించి మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ముఖ్య అనుచరులుగా ఎదిగిన కీసర పలువురు ముఖ్య నేతలు ఒక్కసారిగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నారు. గురువారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుదీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కందాడి అంజిరెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిల సమక్ష్యంలో కీసర మాజీ ఎంపిటిసిలు బెలిదె రమేష్‌గుప్త, మచ్చాని జంగయ్యయాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాయిల శ్రావణ్‌గుప్త, కీసరగుట్ట ఆలయ మాజీ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ, సింగిల్ విండో డైరక్టర్ పన్నాల బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు బండారు శంకర్‌గౌడ్‌లు వారి అనుచర వర్గంతో పెద్ద ఎత్తున్న బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. కీసర బంగారు మైసమ్మ ఆలయం నుండి బహిరంగ ర్యాలీగా వ చ్చిన నేతలు కీసర అమరవీరుల స్థూపం వద్ద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈమేరకు ఉత్సహికులకు పార్టీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి సదరంగా ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. త్వరలో కీసర మండలంలో మరికొంత మంది కీసర వివిధ పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోల కృష్ణయాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, చిక్కుడు రమేశ్, దయానంద్ గౌడ్, కీసర గ్రామశాఖ అధ్యక్షులు జూపల్లి రవిందర్, గుర్రం వరకాంత్‌రెడ్డి, ముద్దం వెంకటేశ్, శీలం సురేశ్, డిజె సాయి, కర్రె బాలమణి, జూపల్లి సురేందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బంగారు మైసమ్మ ఆలయం నుండి ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు.

## చివరి రోజు జోరుగా నామినేషన్‌లు

- మొత్తం అభ్యర్థులు 114 మంది
- 177 నామినేషన్ పత్రాలు దాఖలు
- మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25)ః పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి చివరి రోజున (61) మంది అభ్యర్థులకు గాను (91)నామినేషన్లు దాఖలు చేయ డం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి, ఈ నెల 18 నుండి 25 వరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గా నికి మొత్తం (114 ) మంది అభ్యర్థులకు గాను (177 ) నామినేషన్లు పత్రాలు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు.

## వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



ఉడిమేశ్వరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్ తదితరులు కోరారు. గురువారం ఉడిమేశ్వరం, ఎరన్‌పల్లి, పోచమ్మ, మైసమ్మ తండాలు, చిట్లపల్లి, సంగాయిపల్లి, లక్ష్మీపల్లి, అంగడిరైచూర్, ధర్మాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లతో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నయీమ్, వర్కింగ్ ప్రసిడెంట్ దాము, పీఏసీఎస్ చైర్మన్ కె.శివకుమార్ గుప్త, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, ఉడిమేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, నాయకులు మురారి వశిష్ట, భాస్కర్, సయ్యద్ మునీర్, జీ.రాము, రమేశ్, అశ్వాఖ్, శ్రీకాంత్, మొగులయ్య, జనార్ధన్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



ఎల్ఓసిని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25)ః పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించి స్వస్తత చేకూర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ ప్రాంతానికి చెందిన కె. జయమ్మ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాదపడుతూ ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు గుండె ఆపరేషన్ అవసరమని తేల్చారు. అయితే పెద్ద –మొత్తంలో వైద్య ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ని ఆశ్రయించారు. సదరు నాయకుడు జయమ్మ అనారోగ్యం, చికిత్స విషయాన్ని వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసికెళ్ళడంతో ఆయన చొరవతో సీఎం కార్యాలయం రూ.3 లక్షలకు ఎల్వోసీ ఇచ్చింది. ఈ మేరకు ఎల్వోసీని వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా జయమ్మ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ సర్కార్ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు విదిఎవక్రీకరించి అనారోగ్యం పాలైతే మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు సహాయ, సహకారాలు అందిస్తోందన్నారు. చికిత్సకు అవసరమైన ఖర్చులు భరించేందుకు సర్కార్ సిద్దంగా ఉందన్నారు. పేదల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, పాశం రాజు యాదవ్, దుబ్బాక జైహింద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కే.వివేకానంద రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25)ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని, ఏలాంటి మచ్చలేని మనిషి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే. వివేకానంద రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉంటూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా గ్రామాలలో సిసి రోడ్లు ,వీధి దీపాలు, మరుగుదొడ్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి పేద ప్రజలకు వీటితోపాటు ఉచిత బియ్యం కూడా ఇస్తూ పేద ప్రజలను అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈరోజు ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని మోడీ భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న హామీలు నెరవేర్చకుండా కాలం గడుపుతూ ప్రజలను మోసం చేస్తూ మళ్లీ పార్లమెంటు ఎలక్షన్ లో ఒక కుంభకోణలు చేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చి వారు ప్రజలలో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారనీ ప్రశ్నించారు. ప్రజలు మరియు వాళ్ళ సొంత పార్టీ వాళ్లు కూడా అభ్యర్థిని ఇష్టపడటం లేదని, కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక వేరే పార్టీ వాళ్ల ను పార్టీలోకి తీసుకొని టికెట్టు ఇచ్చారన్నారు. దీన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారనీ, ప్రజలు వాళ్ళని చీకొడుతున్నారనీ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని నూటికి నూరుపాళ్ళు కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని వారు అన్నారు.

## తాండూరు టౌన్‌లో నేడు కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ

- హాజరుకానున్నా ఎంపీ ఎమ్మెల్యే




తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25)ః తాండూరు పట్టణములో నేడు శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ చేపట్టనుంది సాయంత్రం సమయంలో బైక్ ర్యాలీ తో పాటు సాయిపూర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు ఉదయం పూట మండలంలోని మల్కపూర్, కరాన్ కోట్ గ్రామాల్లో ఎన్నికల సభలు నిర్వహించ నున్నారు ఈ సమావేశాల కు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నేతలు హాజరుకానున్నారు ఈ సమావేశాలకు పార్టీశ్రేణులు ప్రజలు హాజరు కావాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

# మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా దేశీ డే వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 25): ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా దేశీ డే వేడుకలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ లో మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల (ఎం వి ఎస్ ఆర్) లో సంగమమ్ 2024 భాగం రెండవ రోజు దేశీ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని నాలుగువేలకు పైగా విద్యార్థిని విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వస్త్రధారణతో అలరించారు. కళాశాలలోని బోధన సిబ్బంది కూడా దేశయ వస్త్రధారణతో అందరికీ కనువిందు చేశారు. విద్యార్థుల సంస్కృతి నిత్య ప్రదర్శన బ్యాండ్తో నృత్యం ఉత్సవాలలో భాగంగా సంస్కృతిక ప్రదర్శనలు టాలెంట్ ఎగ్జిబిషన్లు జరిగాయి. విద్యార్థుల ర్యాంపు వాక్ ను నిర్వహించారు.రివాయత్ సాంప్రదాయ దినోత్సవ వేడుకలు జరిగాయి, సాయంత్రం ఫ్యూచర్డ్ డీజే ఆర్టిస్టు మురళీకృష్ణ బృందం రిథమ్ డీజే నైట్ యొక్క రిటమిక్ వీట్లతో అలరించిందన్నారు. బ్యాండు కాప్రిషియో యొక్క ప్రత్యేక ప్రదర్శన హాజరైన వారికి మరుపురాని అనుభూతిని అందించింది. విద్యార్థుల కేరింతలతో కళాశాల ప్రాంగణం మారుమోగిందిఅని తెలిపారు.ఈ కార్యక్రమాలు మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యురాలు హిరణమై సంఘం 24 కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస శర్మ, హోమ్ కన్వీనర్ ప్రొఫెసర్ కె.వి.ఆర్.కె సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వివిధ కమిటీల పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పివిఆర్ కాశ్యప్ సెక్రటరీ డాక్టర్ కెపి శ్రీనివాసరావు, ట్రెజరర్ జూపూడి సుధాకర్, వైస్ చైర్మన్లు డాక్టర్ సీతారాంబాబు, ఎం కృష్ణ కుమార్, జాయింట్ సెక్రటరీ వాసుదేవరావు, సభ్యులు కిరణ్మయి ఉమాదేవి, కొనిజేటి వెంకటేశ్వర్లు గుప్తా, పార్థసారథి పవన్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపల్ మూర్తి, సంగమం 24 కన్వీనర్ డాక్టర్ జి శ్రీనివాస శర్మ, కో కన్వీనర్ ప్రొఫెసర్ కె.వి.ఆర్.కె హెచ్ ఓ డి లు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# వింధ్య భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాన్ని అధిరోహించాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25) : ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని నూకం వింధ్య మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన నూకం చంద్రకళ శేఖర్ ముదిరాజ్ దంపతుల రెండవ కుమార్తె వింధ్య కొందుర్గు మండలం పులుసుమామిడి కేజీబివి కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ఇటీవల వెలుబడిన ఇంటర్మీడియట్ పలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచింన సంధ్బంగా గురువారం వింధ్యను తల్లిదండ్రులు చంద్రకళ శేఖర్ దంపతులను శ్రీనివాస్‌యాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వింధ్య భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని అభినందిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని



తల్లితండ్రులు నూకం శేఖర్ చంద్రకళ, మధు, మల్లేష్ యాదవ్, బాలరాజు, మధు యాదవ్, పాండు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రోడ్ షోకి భారీగా తరలిన పట్నం బీఆర్ఎస్ శ్రేణులు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భువనగిరి రోడ్ షోకి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి ఒక్కో బూతు కు 20 మంది చొప్పున 5000 మందితో భారీ గా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులతో, బంటీ యూత్ ఫోర్స్ సభ్యుల తో కలిసి బయలుదేరిన యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) మాట్లాడుతు ఎంపీ ఎలక్షన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ కు భారీ మెజార్టీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నాలుగు మండల,మున్సిపాలిటీ ల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, రైతు సహకార సంఘ చేర్మెన్ లు,వివిధ గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,పార్టీ అనుబంధ సంఘాల శ్రేణులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

# పద్మ అనిల్ ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 25) : మండల కేంద్రనికి చెందిన పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్‌గా 2వ సారి నియమితులు అయిన సందర్బంగా గురువారం మండల కేంద్రంలో పలువురు బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తన పై నమ్మకంతో రెండవ సారి బీజేవైం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్‌గా అవకాశం కల్పించిన నేతలకు అందకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్బంగా పద్మ అనిల్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి రామ్, బీజేపీ మండల ఉప అధ్యక్షులు పద్మ గణేష్ , కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎట్టి రాజు, బీజేవైఎం మండల ఉప అధ్యక్షులు సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పరిశుభ్రతకే ప్రాధాన్యం

## మున్సిపల్ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు .గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ లో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు 30 మందితో బ్యాంక్ కాలనీ, బృాఎందావన్ కాలనీ, టెలిఫోన్ కాలనీ మరియు వివిధ కాలనీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని, జూట్ బ్యాగ్ లను ఉపయోగించాలని, ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలకు మాత్రమే చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎవరు కూడా చెత్తను బయట వేయరాదన్నారు.రోడ్డుకిరువైపుల పొదలను తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట, ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్రపర్చుట, ఫాగింగ్ చేయుట, దోమ లార్వాను నివారించే రసాయనాలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలున్నాయని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, ఇ. ఇ హరీష్, వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్, జవాన్ సుధాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 25): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. గురువారం కందుకూరు మండలం క్లస్టర్ సబ్ ఇంచార్జీలు రాణ ప్రతాప్‌రెడ్డి, అందుగుల సత్యనారాయణ, కృష్ణరామ్ భూపాల్‌రెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, వట్నాల ఈశ్వర్ గౌడ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలతో పాటు, రంజిత్‌రెడ్డి విజయంతో నియోజకవర్గం అభివృద్దిని వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, వీరారెడ్డి, సదానంద్ గౌడ్, యాదయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, గనేష్ నాయక్, బలరామ్, నర్సింహ, ప్రశాంత్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే సకలజనులకు న్యాయం

## రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి బాటలు వేసిన ప్రధాని నరేంద్ర మోడీ తోనే సకల జనులకు న్యాయం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. లోక సభ ఎన్నికల సందర్భంగా గురువారం మండల పరిధిలోని దెబ్బడ గూడ గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మహేశ్వరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు,బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిగా గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్లీ ఏర్పడితే దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తారని, అన్ని గ్రామాల లో అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశ రక్షణలో ముందుంటుందని, అభివృద్ధి సంక్షేమ పథకాలతో బీద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, జిల్లా నాయకులు బొక్క సత్యనారాయణ రెడ్డి, మంద పాండు, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం సుధాకర్ రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు కళ్లెం చెన్నారెడ్డి, సామల దయాకర్ రెడ్డి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గౌరారం ఆంజనేయ స్వామి ఆలయంలో సిఐ, ఎస్ఐల ప్రత్యేక పూజలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25 )మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ఆమనగల్లు, కడ్తాల్ సీఐ లు ప్రమోద్ కుమార్, శివప్రసాద్, ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ వారిని శాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు

# 2030 నాటికి మలేరియా నిర్మూలించడమే లక్ష్యం

● జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించిన డిఎం - ఎచ్ఓ పల్వాన్ కుమార్



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎం ఎచ్ఓ పల్వాన్ కుమార్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 25)ః ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పల్వన్ కుమార్ డిఎంఎచ్ఓ కార్యాలయం లో మలేరియా అవగాహనా ర్యాలీని జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా డా. పల్వాన్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకుంటామని, జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా అవగాహనా ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. 2030 నాటికి మలేరియా ను నిర్మూలించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలలో ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన పెరగడం వలన మరియు గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగు పడడం వలన మలేరియా కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు.

ఐనప్పటికి మలేరియా వ్యాదిని వ్యాపింప చేసే దోమల పెరుగుదలను అరికట్టడానికి నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి. పనికి రాని పాత్రలు, పాత టైర్లు, నీటి తొట్టిలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పగిలిన కప్పులు, కుండలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు నీటి తొట్టిలపై మూతలు ఉంచాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలో నిల్వవున్న నీటిని పారాబోసి కొత్త నీటిని నింపాలి. దీనినే ఫ్రైడే -డ్రై అంటాం. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలు మరియు పట్టణాలలో ఫాగింగ్ చేయడం ద్వారా లేదా నీటి నిల్వ గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా, గంబుషియా చేపలను వదలడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు. గత కొన్ని సంవత్సరాలు గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతర పర్యవేక్షణ మరియు ప్రజలలో అవగాహన కలిగించడం వలన గడిచిన రెండు సంవత్సరాలుగా మన వికారాబాద్ జిల్లాలో ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ఆఓఊ కార్యాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాలొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరేద్దాం

● ఆకర్షితులవుతున్న యువత ● భారీగా చేరికలు ఇంటింటికీ బీజేపీ ● ప్రచారంలో దూకుడు పెంచిన ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



ప్రచారంచేస్తున్న బీజేపి నాయకులు

యాలాల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 25)ః యాలాల్ మండల పరిధిలోని చెన్నారం, దౌలాపూర్ గ్రామాలలో బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించి యువతలో చైతన్యం నింపారు. పార్టీలకతీతంగా బిజెపి కండువా కప్పుకుంటున్నారు. ఇంటింటికీ నిర్వహించిన ప్రచారంలో చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నారు. పార్టీలకతీతంగా తమ ఓటు మూడోసారి అధికారంలోకీ నరేంద్ర మోడీ పరిపాలన విజయకేతనం కాషాయ జెండా రెపరెపలాడడం ఆడడం ఖాయమన్నారు,బిజెపి విజయానికి నాంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ....

అరచేతిని అడ్డుపెట్టి సూర్యున్ని ఏ విధంగా ఆపలేరో... అదేవిధంగా బిజెపి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి వైపు పయనించడం, ప్రపంచంలోనే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకోవడం గమనించిన ప్రతి ఒక్కరు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. గతంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కోసం చేసిన అభివృద్ధి మరెవరు చేయలేదన్నారు. ఇతర పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడే కనిపించి తర్వాత కనిపించకుండా పోతారన్నారు. బిజెపి నాయకులు మాత్రం అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికై నిరంతరం పాటుపడుతుంటారన్నారు.

ఆ విషయాన్ని గమనించిన ప్రజలు బిజెపి గెలుపుకై మనసా వాచా కర్మణా ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. బిజెపి గెలుపు కోసంభూ అనునిత్యం పాటుపడుతూ తనతో పాటు ముందుకు కదులుతున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల అధ్యక్షులు యాదగిరి దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్, బీజేపీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అక్కంపల్లి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్‌లో గురువారం 36వ వార్షికోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం శీలాదేవి మాట్లాడుతూ నవీన అంటే కొత్తదనం, ఆదర్శ అంటే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న పాఠశాల అని పేర్కొన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ లక్ష్మీ, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ పాఠశాలను ఏర్పాటు చేసి 36 సంవత్సరాలు అవుతుందని, ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వైద్యులు, ఇంజనీయర్‌లు, ఉపాధ్యాయులు, పోలీసులు, న్యాయవాదులు, అధ్యాపకులు, వ్యాపార రంగంలో రాణిస్తున్నారన్నారు. అంతకు ముందు విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. 1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు వార్షిక పరీక్షల ప్రోగ్రెస్ కార్డులను అందించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, నోటు బుక్‌లు, ప్రశాంస పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు అరుణ, నాగేంద్రమ్మ, అరుణ జ్యోతి, ఫాతీమా, సన, శకుంతల, మేహరాజ్, మహేందర్, సునీత, వేదవతి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ భూములను అన్యాక్రాంతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 25)ః దేవాదాయశాఖ భూములను అన్యాక్రాంతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ ఆదేశాల మేరకు దేవదాయ శాఖ భూముల అన్యాక్రాంతంపై రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... దేవాదాయ శాఖకు సంబంధించి సర్వే నెంబర్ల వారిగా భూముల వివరాలను అందించాలన్నారు. భూముల వివరాలకు సంబంధించి ధరణి పోర్టల్‌లో గల వివరాలతో సరి చూడాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. దేవాదాయ శాఖ భూములు అన్యాకాంత కాకుండా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే భూములను పరిరక్షించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్, జిల్లా ఇన్స్పెక్టర్ మధుబాబు, తాండూర్, వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం డిఏఓ లు మునీరుద్దీన్, గోవిందమ్మ, ఎం-సెక్షన్ సూపరింటెండెంట్ శివ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టండి

● చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ధీమా ● ఇంటింటికి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ● డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 25)ః పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు ఎన్నికల తర్వాత 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వికారాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టు చివరి నాటికల్లా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ,మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు, పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి హరీఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ షకీల్, గోవర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుభాష్, ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన

## కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 25)ః దోమ మండలపరిధిలో ని పాలేపల్లి గ్రామంలో పాలేపల్లి క్రికెట్ లీగ్ 2024, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 4 ప్రారంభోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై కొబ్బరి కాయ కొట్టి ఇరు జట్ల సభ్యుల ముఖ పరిచయం అనంతరం టాస్ వేసి ప్రారంభించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విజయ గోపాల్ గౌడ్,మాజి సర్పంచ్ యశోదతిరుపతయ్య సాగర్,నర్సింలు, లింగయ్య, మణికంఠ, క్రీడాకారులు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటర్ స్లిప్పుల పంపిణీ



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 25)ః ఈ నెల 25 నుంచి 30 తేదీ వరకు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయనున్నట్లు దోమ మండల తహసిల్దార్ పురుషోత్తం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పురుషోత్తం అంగన్వాడి కేంద్రంలో మహిళలకు వాటర్ స్లిప్పులు ప్రారంభం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ పంపిణీలో పొరపాటు లేకుండా చూస్తా మని అన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆలోచనల ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుదర్శన్,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# దోమలను నిర్మూలిద్దాం - మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం..

● ప్రపంచ మలేరియా దినోత్సవంలో...
వైద్యాధికారి డాక్టర్ ఎస్డీ రాం కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్:ఎస్డీ రాం కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): దోమలు కుట్టకుండా.. పుట్ట కుండా నిర్మూలిద్దాం మలేరియా వ్యాధి సోకకుండా కట్టడి చేద్దాం అంటూ... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ లు నిర్వహించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న, ప్రపంచ మలేరియా దినోత్సవం జరపడం జరుగుతుంది.గురువారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బాలానగర్లో ప్రపంచ మలేరియా దినోత్సవం జరిపారు. తొలుత ర్యాలీ నిర్వహించి తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో డా. ఎస్డి రామ్ కుమార్, కూకట్పల్లి (జిఎచ్ఎంసి జోన్)జిల్లా వైద్య అధికారి పాల్గొని..మలేరియా వ్యాధి - లక్షణాలు గూర్చి వివరిస్తూ...మలేరియా వ్యాధి ఏన్నా పిలీస్ అనే ఆడదోమల ద్వారా మానవ శరీరంలోకి ప్లాస్మోడియం వలసజీవులు ప్రవేశించడం ద్వారా వ్యాప్తి చెందే ప్రాణాంతక వ్యాధి అని, చలి, జ్వరం, వణుకుతో కూడిన తీవ్రమైన తలనొప్పి, రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు, జ్వరం వచ్చి తగ్గిపోవడం,పై లక్షణాలు ఉన్నచో వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలు చేయించుకుని సరైన చికిత్స పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. చంద్రకళ, జగద్గిరిగుట్ట వైద్యాధికారిని డా. తీతశ్రీ, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యం, సెక్షన్ ఇంచార్జ్ లింగాల అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దోమల నివారణకు చేపట్ట వలసిన చర్యలు..:ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలి.నిలువ ఉన్న నీటిలో కిరోసిన్ లేదా వాడిన నూనె ను చల్లవలెను.ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిలువలను తొలగించవలెను. సెప్టిక్ ట్యాంక్ గాలి గొట్టానికి మెష్ లను బిగించాలి. ఇంట్లో మరియు ఇంటి చుట్టూ పనికిరాని పాత కూలర్లు, పాత టైర్లు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, వాడి పారేసే పాత్రలు, సీసాలు లేకుండా చూడాలని జిల్లా ప్రజలకుపై విషయాలను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు ఉపకేంద్రాలలో ప్రజలకు మలేరియా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ప్రజలకు తెలియ జేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రఘునాథ స్వామి ఆదేశించారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

# నేటి నుండే ఓటర్ స్లిప్పుల పంపిణీ

● ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ
బూత్ స్థాయి ఎజెంట్ల నియామకానికి ఆదేశం ● బషీరాబాద్ మండల తహసీల్దార్ వెంకటేష్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): బషీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్ అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలు, బీఎల్వోలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించారు. ముందుగా రాజకీయ పార్టీల నేతలతో తహసీల్దార్ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఎన్నికల సమీపిస్తుండడంతో పార్టీల నేతలు బూతు స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని ఆదేశించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలన్నారు. అదేవిధంగా బీఎల్వోలతో తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు శనివారం నుంచి స్లిప్పుల పంపిణీ చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో స్లిప్పుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, ఎంపీటీసీ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, లక్ష్మణ్, పవన్ ఠాకూర్, పలు పార్టీల నాయకులు, బిఎల్ఓలు. ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్థాయి ● 420 హామీలు అమలుకు ఆమడ దూరంలో ఉన్నాయి ● అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటుంది ● బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ● సమావేశంలో పాల్గోన్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పోరేటర్లు



సమావేశంలో మాట్లాడుతున్న బోడుప్పల్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

మేడిపల్లి మెజర్ న్యూస్ (ఏప్రిల్ 25): మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కావాలనే కాంగ్రెస్ పార్టీ డమ్మి అభ్యర్థికి టికెట్ ఇచ్చి బీజేపీ తో కుమ్మక్కైన కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయం చేయడమే అందుకు పరాకాష్ట అని బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అధ్యక్షతన బి.ఆర్.ఎస్. డివిజన్ ల,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి,కార్పోరేటర్లు,కోఆప్షన్ సభ్యులు పాల్గోన్నారు. ఈ సంధర్భంగా నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కానీ 420 హామిలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనిక్కి రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు,రుణమాఫీ, రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని బందులు రద్దు చేశారని అన్నారు. బీజేపీ తో కుమ్మక్కై కావాలనే మల్కాజిగిరి లో కాంగ్రెస్ నుండి డమ్మీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. అందుకే ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ పై నమ్మకం పోయిందని గ్రామాలు, పట్టణల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో విశ్వాసంతో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. పార్టీని వీడిన ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకపోవడంతో, ప్రజల్లో వ్యతిరేకతతో తిరిగి పార్టీ మారాలానే ఆలోచనలో ఉన్నారన్నారు. పదవులు అనుభవించి పార్టీలు మారినా ఉద్యమ పార్టీకి ప్రజలు అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,కార్పోరేటర్ చీరాల నర్సింహ్మా,ఫీర్జాదిగూడ కార్పోరేటర్ కౌడె పోచయ్య, కోఆప్షన్ సభ్యుడు రంగా బ్రహ్మన్న గౌడ్, నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్, కృపాసాగర్ బొమ్మక్ విశ్వనాథ్,రాసాల మహేష్ యాదవ్,తాల్క శత్రజ్ఞ,యువజన నాయకుడు మోతె రాజు తదితరులు పాల్గోన్నారు.

## మలేరియా రహిత సమాజానికి
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● కమ్యూనిటి హెల్త్ అధికారి చంద్రప్రకాష్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): మలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యులు మాధురి, వాజుద్దీన్, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. మలేరియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలో మలేరియా ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ప్రశాంతి, సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ సాజన్, ఏఎన్ఎం వెంకటమ్మ,రత్నమ్మ, సుజాత, జంగమ్మ, గౌరి, మంగమ్మ ,బి.సుజాత, భారతమ్మ, జ్యోతి, శ్రీలత,లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సిబ్బంది నిర్లక్ష్యం తగదు

● ఓటింగ్ శాతం పెంపులో స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రధానమైనది ● ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సిబ్బంది నిర్లక్ష్యం తగదని అందులో ఓటింగ్ శాతం పెంపులో స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రధానమైనదని కీసర ఆర్డీవో (ఎన్నికల రిటర్నింగ్ అధికారి) ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపాలిటీలు, మేడిపల్లి, ఘట్కేసర్ మండలాల ఏఇఆర్వోలు, బీఎల్వోలతో గురువారం మేడిపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని వోటింగ్ శాతం పెంపుపై పలు సూచనలు చేశారు. ఫామ్-6, 7, 8లపై అవగాహన కల్పిస్తూ ఆయా బీఎల్వోలు ప్రతి వోటరుకు స్లిప్పులు వచ్చే నెల 5వ తేదీ లోపు వందశాతం ఖచ్చితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. బీఎల్వోలు వారి పోలింగ్ బూత్ల ఏఎస్ లిస్టును సంబందిత ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. జిల్లాలో 95 శాతం పోలింగ్ జరిగేలా చూడాలని, మేడ్చల్ను అత్యధిక వోటింగ్ నమోదైన జిల్లాగా నిలపడంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఇందుకు సంబందిత అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం లేకుండా తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపల్ కమిషనర్లు త్రిలేశ్వర రావు, రామలింగం, వేమన రెడ్డిలతో పాటు మేడిపల్లి, ఘట్కేసర్ మండలాల ఏఇఆర్వోలు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● తహసిల్దార్ మురళీధర్



చలివేంద్రాని ప్రారంభిస్తున్న తహసిల్దార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 25): ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మురళీధర్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంపీఓ కరీం, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది వెంకటయ్య, జగదీశ్వరి, సంతోష్ కుమార్, రాజశేఖర్, ఖాదర్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.